ఇండియా కూటమి అభ్యర్థి విమలను గెలిపించుకుందాం

విశాలాంధ్ర - మల్కాపురం: ఇండియా కూటమి పశ్చిమ నియోజకవర్గ సీపీఐ అభ్యర్థి అత్తిలి విమలను గెలిపించుకోవడం మనందరి బాధ్యతని భారత రాజ్యాంగ పరిరక్షణ హక్కుల వేదిక వద్దే శోభనాదీశ్వరరావు పేర్కొన్నారు. సోమవారం పారిశ్రామిక ప్రాంతం పరిధి 61వ వార్డు మల్కాపురం ప్రధాని రహదారి వద్ద నిర్వహించిన బహిరంగ సభలో పాల్గొన్న ఆయన మాట్లాడారు. నేటి ప్రభుత్వాలు ప్రజల హక్కులను హరిస్తూ వారి ప్రాణాలతో చలగాటమాడుతున్నారని ముఖ్యంగా మోడీ ప్రభుత్వం ప్రైవేటీకరణ చేస్తూ లాభాల్లో ఉన్న ప్రభుత్వ సంస్థలను ప్రైవేటు వ్యక్తులకు అప్పగించి కార్మికుల హక్కులను హరిస్తూ తాను ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని మోడీ ప్రభుత్వాన్ని దించేందుకు ఇండియా కూటమిని బలపరచాలని కోరారు. అనంతరం పలువురు వక్తలు నాయకులు మాట్లాడుతూ టీడిపి, వైసిపి ప్రభుత్వాలు ప్రజలకు కల్లబొల్లి మాటలు చెప్పి అధికారంలోకి వచ్చి ప్రజలపై పన్నులు భారం, నిత్యవసర వస్తువులు వంటివి సామాన్యుడికి అందకుండా చేసి ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. ఇండియా కూటమి అభ్యర్థిని గెలిపించి అసెంబ్లీకి, పార్లమెంట్లో ప్రజల తరపున మాట్లాడే విధంగా ప్రజలంతా మద్దతు తెలిపి వారిని గెలిపించుకోవాలని కోరారు, రానున్న ఎన్నికల్లో రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలకు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జెవి సత్యనారాయణమూర్తి, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎం.పైడిరాజు 72వ వార్డు కార్పొరేటర్ ఏజే, స్టాలిన్, పారిశ్రామిక ప్రాంత నాయకులు కాండ్రేగుల సత్యాంజనేయ, గుడాల రాంబాబు, సిపిఎం, కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ యువజన సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ఆర్థిక శాఖ మంత్రికి నిర్మలాసీతారామన్‌కు ఘన వీడ్కోలు

విశాలాంధ్ర-గోపాలపట్నం: గ్రేటర్ విశాఖ కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌కు విశాఖ అంతర్జాతీయ విమానాశ్రయంలో బీజేపీ నాయకులు ఘనంగా వీడ్కోలు పలికారు. విశాఖ పర్యటన ముగించుకుని ఢిల్లీకి పయనమవుతున్న నిర్మలా సీతారామన్‌కు బీజేపీ నాయకులు రవీంద్ర మీదపాటి, విష్ణుకుమార్ రాజు, బాల రాజేశ్వరరావు, దామోదర్ యాదవ్ తదితరులు ఆమెకు ఘనంగా వీడ్కోలు పలికారు.

2047 నాటికి "వికసిత భారత్"

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్

విశాలాంధ్ర - మధురవాడ: ప్రజల భాగస్వామ్యంలేనిదే ఏ దేశం అయినా ఆర్థికంగా వృద్ధి చెందలేదని ఈ దృష్టితోనే భారతదేశాన్ని 2047 నాటికి ప్రపంచంలోనే మేటిగా నిలవడానికి ప్రధాని వికసిత భారత్ కార్యక్రమానికి పిలుపునిచ్చారని కేంద్ర ఆర్థిక శాఖా మంత్రి నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో సోమవారం నిర్వహించిన వికసిత భారత్ కేంపస్ అంబాసిడర్ కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. దేశంలో 1991లోనే ఆర్థిక సంస్కరణలు అమలైనప్పటికీ అప్పటి ప్రభుత్వంలో అవినీతి, సరైన నాయకత్వం లేక పోవడం వల్ల 2014 వరకూ ఏవిధమైన ఎదుగుదల లేకుండా పోయిందన్నారు. రక్షణ రంగంలో ఎగుమతుల ద్వారా రూ.20 వేల కోట్ల రూపాయలు ఆర్జించామన్నారు. సెమీ కండక్టర్ పరిశ్రమల వృద్ధికి, ఎలాక్ట్రానిక్ ఉత్పత్తుల ప్రోత్సాహానికి ప్రత్యేక నిధులు కేటాయిం చామని తెలిపారు. గీతం అధ్యక్షుడు శ్రీభరత్ మాట్లాడుతూ దేశ భవిష్యత్తు యువత భుజస్కందాలపైనే ఉందన్నారు. విశాఖలోని మెడ్ టెక్ జోన్ కోవిడ్ సమయంలో స్వదేశీ వైద్యపరికరాలను అభివృద్ధి చేసి దేశ అవసరాలను తీర్చిందన్నారు. కార్యక్రమంలో గీతం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ దయానంద సిద్దవట్టం, ప్రో వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ గౌతమరావు, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ గుణశేఖరన్ తదితరులు పాల్గొన్నారు.

కూటమి అభ్యర్థులను గెలిపించుకుందాం

విశాలాంధ్ర - గోపాలపట్నం: గ్రేటర్ విశాఖ కూటమి అభ్యర్థుల విజయంతోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని విశాఖ పార్లమెంటరీ ఉపాధ్యక్షులు నందవరపు సోములు అన్నారు. 92వ వార్డు నందమూరి నగర్ గ్రామంలో ఇంటింటికి సూపర్ సిక్స్ పథకాలపై ప్రచారం నిర్వహించారు. విశాఖ పశ్చిమ నియోజకవర్గ శాసనసభకు గణబాబు, విశాఖ పార్లమెంటుకు శ్రీ భరత్‌లను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో నందమూరి నగర్ అధ్యక్షులు అండి బోయిన శ్రీనివాస్, కర్రీ శ్రీనివాస్, అండిబోయిన గోవింద్, ఎస్‌కె మాబు, కే.శివ, కొండి పార్వతి, కాండ్రేకుల లక్ష్మి పాల్గొన్నారు.

ఘనంగా పెంటమాంబ పండగ

విశాలాంధ్ర - పెదగంట్యాడ: పెదగంట్యాడ నెల్లిముక్కు గ్రామ పంచాయతీ 14 గ్రామాల ప్రజల ఇలవేల్పు శ్రీ పెంటమాంబ అమ్మవారి పండగ వైభవంగా జరిగింది. వేకువ జాము నుండి ప్రజలు అమ్మవారిని దర్శించుకునేందుకు బారులు తీరారు. రాజకీయ నాయకులు, ఊరి పెద్దలు వచ్చి అమ్మవారిని దర్శించుకుని మొక్కు తీర్చుకున్నారు. పండగకు వచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకార్యం కలగకుండా ఆలయ కమిటీ, గ్రామ పెద్దలు, నెల్లిముక్కు యూత్ సభ్యులు విస్తృత ఏర్పాట్లు చేసారు.

ప్రధాని నరేంద్ర మోడీ దూతగా వచ్చా: సీఎం రమేష్

విశాలాంధ్ర - పెందుర్తి: ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దూతగా వచ్చి అనకాపల్లి ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని, ఈ ప్రాంతం అభివృద్ధి తన లక్ష్యమని ఎన్డీఏ ఎంపీ అభ్యర్థి సీఎం రమేష్ నాయుడు పేర్కొన్నారు. పెందుర్తి ఎమ్మెల్యే అభ్యర్థి పంచకర్ల రమేష్ బాబు, టీడీపీ ఇన్చార్జి గండి బాబ్జిలతో కలిసి సబ్బవరం మండలం మొగులువురంలో పర్యటించిన ఆయన ఉపాధి హామీ కూలీలతో మాట్లాడి వారి కష్టసుఖాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విశాఖ నగరానికి దీటుగా అనకాపల్లి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని స్పష్టం చేశారు. కేంద్రంలో ప్రధానిగా మోడీ, ఏపీ సీఎంగా చంద్రబాబు నాయుడు బాధ్యతలు చేపట్టిన తర్వాత ఈ ప్రాంతంలో పరిశ్రమలు ఏర్పాటు చేసి యువతకు ఉద్యోగాలు కల్పిస్తానని సుజల స్రవంతి ద్వారా ప్రతి ఇంటికి తాగునీరు, ప్రతి పల్లెకు సాగునీరు అందిస్తామని సీఎం రమేష్ హామీ ఇచ్చారు. వచ్చేనెల 7న ప్రధాని నరేంద్ర మోడీ అనకావల్లి వస్తున్నారని, ఆ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే అభ్యర్థి పంచకర్ల రమేష్ బాబు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అన్ని వర్గాలను మోసం చేసిందని విమర్శించారు. కార్యక్రమంలో టీడీపీ, జనసేన, బీజేపీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

ఇండియా కూటమి అభ్యర్థి విమల ఇంటింటి ప్రచారం

విశాలాంధ్ర - విశాఖ: విశాఖ పశ్చిమ నియోజకవర్గ ఇండియా కూటమి సీపీఐ ఎమ్మెల్యే అభ్యర్థి అత్తిలి విమల సోమవారం మర్రిపాలెం రైల్వే క్వార్టర్స్, గవర కంచరపాలెం తదితర ప్రాంతాల్లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైసీపీ మేనిఫెస్టో కొత్తసీసాలో పాత సారాలా ఉందని, నాటి వాగ్దానాలల్లో ఏఒక్కటి అమలు పరచలేదని పైగా మొత్తం హామీలు అమలు చేశామని ప్రజలను మభ్యపెడుతున్నారని విమర్శించారు. మెగా డీఎస్సీ అన్నారు, మద్య నిషేధం అన్నారు, రాజధాని అన్నారు ఇలా అనేక అంశాలు ప్రస్తావిస్తూ అవేవి అమలు చేయలేదని విమర్శించారు. మరోవైపు మతోన్మాద బీజేపీతో జతకట్టిన టీడీపీ, జనసేన కూటమి కూడా మరోమారు రాష్ట్ర ప్రజలను మోసం చేయదానికి సిద్ధమైందన్నారు. బీజేపీ పాలనలో ప్రభుత్వరంగ పరిశ్రమలు ప్రమాదంలో పడ్డాయని, వాటి పరిరక్షణకు కృషి చేయాల్సిన వైసీపీ, టీడీపీలు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తూ వారి స్వప్రయోజనాల కోసం రాష్ట్ర అభివృద్ధిని మోడీకి తాకట్టు పెట్టాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పాత్రపల్లి చంద్రశేఖర్, సీఎం క్షేత్రపాల్, మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి ఎండి బేగం, ఏపీ మత్స్య కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎన్.నాగభూషణరావు, ఏఐఎస్ఎఫ్ నాయకులు దుర్గ, జ్యోతి, భాను ,సునీల్, కిరణ్ కుమార్ వంశీకృష్ణ, నల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా గుంటూరు డోర్ టు డోర్

విశాలాంధ్ర - పెందుర్తి: పెందుర్తి అసెంబ్లీ నియోజకవర్గం నుండి ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న గుంటూరు వెంకట నరసింహారావు పెందుర్తిలో డోర్ టు డోర్ కార్యక్రమం ఉత్సాహంగా నిర్వహించారు. సోమవారం ఉదయం కుటుంబ సభ్యులు భారతి, రవి, రూప్ మనోహర్, జ్యోతి, అవినాష్ సాయి ప్రియ సాయి పూజిత ముఖేష్ వరలక్ష్మి స్థానిక మహిళా నాయకులు సన్యాసమ్మ, దేవి తదితరులతో కలిసి పెందుర్తి

కూడలి నుండి కాలేజీ వరకు ఇంటింటికి తిరిగి ప్రజలను కలిసి తన అభ్యర్థిత్వానికి మద్దతు ఇవ్వాలని కోరారు. వ్యాపారస్తులతో మాట్లాడి వారి కష్టసుఖాలు అడిగి తెలుసుకున్నారు. మన పెందుర్తి మన అభివృద్ధి నినాదంతో పోటీలో ఉన్న తనను ఆశీర్వదించి మన ప్రాంతం అభివృద్ధికి దోహదపడాలని పిలుపునిచ్చారు. ఈ ప్రాంత ప్రజలకు ఎన్నో ఏళ్లగా వైద్య సేవలు అందిస్తున్న గుంటూరు కుటుంబానికి మద్దతుగా నిలుస్తామని పలువురు మహిళలు, వ్యాపారస్తులు ఆయనకు హామీ ఇచ్చారు.

ప్లాంట్ పరిరక్షణకు ఇండియా కూటమిని గెలిపించండి

విశాలాంధ్ర - గాజువాక: విశాఖ స్టీల్‌ప్లాంట్ రక్షణకై ఇండియా కూటమిని గెలిపించాలని స్టీల్ సీఐటీయూ గౌరవాధ్యక్షులు జె.అయోధ్య రామ్ కోరారు. సోమవారం ఉక్కు నగరం స్టీల్ సీఐటీయూ కార్యాల యంలో స్టీల్ వర్కర్ ప్రత్యేక సంచికను ఇండియా కూటమి, స్టీల్ అఖిలపక్ష కార్మిక సంఘాల ప్రతినిధులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అయోధ్యరామ్ మాట్లాడుతూ స్టీల్‌ప్లాంట్ రక్షణకై ప్రతి రాజకీయ పార్టీ తమ మేనిఫెస్టోలో స్పష్టం చేయాలని కోరారు. ఇంతవరకు చేసిన ఉద్యమంలో మాటలకే పరిమితమైన ప్రతి రాజకీయ పార్టీ చేతలలో తమ విశ్వస నీయతను ప్రదర్శించలేదని ఆయన విమర్శించారు. కానీ నేడు సిపిఎం, సిపిఐ, ఆమ్ ఆద్మీ, కాంగ్రెస్ కూటమి తమ మేనిఫెస్టో ద్వారా విశాఖ స్టీల్ ప్లాంట్ రక్షిస్తామని తెలిపారు. వారికి మద్దతు పలుకుతూ స్టీల్ అఖిలపక్ష కార్మిక సంఘాల ప్రతినిధులు ఈ పోరాటాన్ని ఉధృతం చేసేందుకు సిద్ధం కావాలని ఆయన అభ్యర్థించారు. స్టీల్ ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి డి.ఆదినారాయణ మాట్లాడుతూ బిజెపి పాలనలో కార్పొరేట్‌లకు లక్షల కోట్లు నజరానాగా సమర్పించారని ఆయన తీవ్రంగా విమర్శించారు. కార్యక్రమంలో గాజువాక సిపిఎం పార్టీ అభ్యర్థి ఎం.జగ్గు నాయుడు, విశాఖ పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి పి.సత్యారెడ్డి, స్టీల్ సీఐటీయూ ప్రధాన కార్యదర్శి యు.రామస్వామి, అనకాపల్లి కాంగ్రెస్ అభ్యర్థి వేగి వెంకటేష్, పెందుర్తి కాంగ్రెస్ అభ్యర్థి భగత్, ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు రామకృష్ణ, స్టీల్ అఖిలపక్ష కార్మిక సంఘాల ప్రతినిధులు వైటి దాస్, ఎన్.రామారావు, పి శ్రీనివాసరాజు, తాండ్ర కనకరాజు, రాజబాబు, వర్మ, జె.ముత్యాలు, సిహెచ్ సన్యాసిరావు, కర్ర ప్రకాష్, రామ్ కుమార్, పరంధామయ్య, శ్రీనివాస్ స్టీల్ సిఐటియు నాయకులు బి.అప్పారావు, వి.ప్రసాద్, పుల్లా రావు, మరిడయ్య, నీలకంతం, గంగాధర్, నర్సింగరావు, సూర్యనారాయణ పాల్గొన్నారు.

వైసీపీ పాలనలో అన్ని రంగాలు కుదేలు: పల్లా

విశాలాంధ్ర - గాజువాక: వైసీపీ పాలనలో ఉద్యోగ, వ్యాపార, వాణిజ్య రంగాలన్నీ దెబ్బతిన్నాయని గాజువాక కూటమి అభ్యర్థి పల్లా శ్రీనివాసరావు అన్నారు. వ్యాపారాలు సాగించాలన్నా వైసీపీ నేతల కనుసన్నల్లోనే అవి జరగాల్సిన పరిస్థితి కనిపిస్తుంది అన్నారు.

గాజువాక మటన్ షాపుల సంఘం అధ్యక్షుడు షేక్ ఖాదర్ ఆధ్వర్యంలో సుమారు 5 వందల మంది దుకాణ యజమానులు పల్లాను కలిశారు. ఎన్నికల్లో విజయానికి సహకరిస్తామని ఆయనకు మాట ఇచ్చారు. ఈ సందర్భంగా పల్లా మాట్లాడుతూ జంతు కబేళాను పూర్తిగా మార్చి మోడరన్ కబేళా ఏర్పాటు చేస్తానని చెప్పారు. వ్యాపారులు తమ దీర్ఘకాలిక సమస్యలను పల్లా దృష్టికి తీసుకెళ్లారు. అధికారంలోకి వచ్చిన మరుక్షణమే అందరి వ్యాపారులతో సమావేశం నిర్వహించి అభివృద్ధి కోసం అభిప్రాయాలను తెలుసుకుంటానని తెలిపారు. గతంలో మటన్ వర్తకులు అనేక సమస్యలు ఎదుర్కొన్న సందర్భంలో వారికి అండగా నిలిచి సమస్యలపై పోరాడిన విషయాన్ని ఈ సందర్భంగా పల్లా గుర్తు చేశారు. కార్యక్రమంలో రవి, వైవి రమణ, షేక్ మదీనా, షేక్ హుస్సేన్, షేక్ రెహ్మాన్, పల్లా రామసూరి, పల్లా కిషోర్, ఏదిరి చిట్టి, సింగంపల్లి దేముడు తదితరులు పాల్గొన్నారు.

సూపర్ సిక్స్ కాదు...డక్కౌటే

టీడీపీపై బొత్స ఝాన్సీ ఫైర్

విశాలాంధ్ర- మధురవాడ: ప్రజల వద్దకు ప్రభుత్వాన్ని తీసుకువచ్చిన ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డిని మరోసారి సీఎంగా చేసే వరకు విశ్రమించవద్దని బొత్స ఝాన్సీ అన్నారు. మధురవాడ వాంబే కాలనీలో ఎన్నికల ప్రచారంలో ఆమె మాట్లాడారు. ఇచ్చిన హామీలను మరచి ప్రజలను మోసం చేసే వారికి బుద్ధి చెప్పాలన్నారు. విశాఖ పరిపాలనా రాజధాని అయితే భీమిలి ప్రాంతం కీలక మవుతుందన్నారు. అది వాస్తవ రూపం దాల్చాలంటే జగన్ గెలవాలన్నారు. సూపర్ సిక్స్ అంటూ ప్రజల ముందుకు వస్తున్న వారిని డక్కౌట్ చేయదానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. తెలుగుదేశం పార్టీ కొంగ జపంతో ప్రజలను మధ్య పెడుతుందని, గట్టిగా బుద్ధి చెప్పాలన్నారు. జగన్ ప్రతినిధులుగా ఎన్నికల్లో పోటీ చేస్తున్న తనను, అవంతి శ్రీనివాస్‌ని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి పసుపులేటి బాలరాజు, ఎమ్మెల్సీ వరుదు కల్యాణి, సినీ నటి శ్యామల, స్థానిక నీయకులు పోతిన శ్రీనివాస్ తదితరులు సభలో ప్రసంగించారు. వాంబే కాలనీ 7వ వార్డులోని ప్రజలు బ్రహ్మ రథం పట్టారు.

చందనోత్సవ ఏర్పాట్లపై జీవీఎంసీ కమిషనర్ సమీక్ష

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామి (సింహాచలం) చందనోత్సవం కార్యక్రమంలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు, అంతరాయాలు కలుగకుండా సౌకర్యాలు కల్పించేందుకు అధికారులందరూ సమిష్టిగా విధులు నిర్వహించాలని జీవీఎంసీ కమిషనర్ సిఎం సాయికాంత్ వర్మ ఆదేశించారు. సోమవారం జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని ఆయన తన చాంబర్లో జీవీఎంసీ ఉన్నతాధికారులతో మే 10వ తేదీన జరుగబోయే చందనోత్సవ కార్యక్రమంపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ మే 10వ తేదిన జరిగే శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి చందనోత్సవ కార్యక్రమానికి లక్షలాదిమంది భక్తులు వస్తారని, వారికి ఎటువంటి ఇబ్బందులు, అంతరాయాలు కలుగకుండా సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. ముఖ్యంగా పారిశుద్ధ్య నిర్వహణ పై ప్రత్యేక శ్రద్ధ వహించి విధులు వారీగా పారిశుద్ధ్య కార్మికులను ఏర్పాటు చేసి వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించేలా చర్యలు తీసుకోవాలని, త్రాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందించడంతోపాటు, వీధి కుక్కలు, పందులు, పశువులు సంచరించకుండా చర్యలు చేపట్టాలని, ఈగలు దోమలు లేకుండా ఫాగింగ్, స్ప్రెయింగ్ చేయాలని ప్రజారోగ్యపు అధికారులను ఆదేశించారు. రోడ్ల యందు భవన నిర్మాణ వ్యర్థాలు తొలగించాలని, హోర్డింగులు, అస్తవ్యస్తంగా ఉన్న అనధికారిక కేబుల్ వైర్లను తొలగించి భక్తులు గ్రహించేలా సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని పట్టణ ప్రణాళిక అధికారులను

ఆదేశించారు. అవసరమైనచోట్ల సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేసి జివిఎంసి సిటీ ఆపరేషన్ సెంటర్‌కు అనుసంధానం చేసి నిరంతరం పర్యవేక్షించాలని అదనపు కమిషనర్ డాక్టర్ వి. సన్యాసిరావును ఆదేశించారు. చందనోత్సవ కార్యక్రమానికి విచ్చేసిన భక్తులకు అసౌకర్యం కలగకుండా చేపట్టిన ఏర్పాట్లను పర్యవేక్షించాలని కె.ఎస్ విశ్వనాథన్ కు కమీషనరు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఇంజనీరు రవి కృష్ణంరాజు, అదనపు కమిషనర్ డాక్టర్ వై శ్రీనివాసరావు, పట్టణ ప్రణాళిక అధికారి సురేష్ కుమార్, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ నరేష్ కుమార్, డి సి (ఆర్) ఎస్.శ్రీనివాస్, పర్యవేక్షక ఇంజనీర్లు కె.వి.ఎన్.రవి, వినయ్ కుమార్, శాంసన్ రాజు, రామ్మోహన్ రావు, వేణుగోపాల్, జోనల్ కమిషనర్లు శైలజ వల్లి, ఆర్జీవి కృష్ణ, హైమావతి, ఎ.ఎం.ఒ.హెచ్.ఒ కిషోర్, ఎసిపి రఘునాధరావు, శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

విశాఖ పార్లమెంటు బరిలో 33 మంది అభ్యర్థులు

కలెక్టర్ డా. ఎ.మల్లిఖార్జున

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా విశాఖ పార్లమెంటు బరిలో 33 మంది అభ్యర్థులు పోటీలో నిలిచినట్లు జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. పరిశీలన ప్రక్రియలో భాగంగా పార్లమెంటు పరిధిలో ఆరుగురి నామినేషన్లు తిరస్కరణకు గురికాగా 33 మంది పత్రాలు అర్హత సాధించాయని వెల్లడించారు. సోమవారం జరిగిన నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియలో ఎవరూ కూడా విత్ డ్రాలు చేసుకోలేదని పేర్కొన్నారు. దీంతో 33 మంది విశాఖపట్టణం పార్లమెంటు నుంచి పోటీ పడుతున్నారని స్పష్టం చేశారు. వారిలో గుర్తింపు పొందిన ప్రధాన పార్టీలకు చెందిన వారు ఉండగా నలుగురు, రిజిస్టర్డ్ పార్టీల నుంచి 14 మంది, 15 మంది స్వతంత్ర అభ్యర్థులు ఉన్నారని వివరించారు. ఈ మేరకు సోమవారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్ మీటింగ్ హాలులో అభ్యర్థులతో జరిగిన సమావేశంలో వివరాలు వెల్లడించారు. ఎన్నికల సాధారణ పరిశీలకులు అమిత్ శర్మ, పోలీసు పరిశీలకులు అమిత్ కుమార్, జిల్లా రెవెన్యూ అధికారి కె. మోహన్ కుమార్, వివిధ పార్టీల నుంచి పోటీచేసే అభ్యర్థులు పాల్గొన్నారు.

సునీల్ నందిపాటికి ఏయూ డాక్టరేట్

విశాలాంధ్ర - పీఎం పాలేం: ఆంధ్ర విశ్వవిద్యాలయం సివిల్ ఇంజనీరింగ్ విభాగం పరిశోధక విద్యార్థి సునీల్ నందిపాటికి డాక్టర్ లభించింది. జేఎన్టీయూ అనంతపురం ఉపకులపతి ఆచార్య జీవిఆర్ శ్రీనివాసరావు పర్యవేక్షణలో 'బొగ్గు సిరామిక్ స్టీల్ పరిశ్రమల నుంచి వచ్చే వ్యర్థాలను ఉపయోగించి భవన్ నిర్మాణానికి ఉపయుక్తమైన బ్లాక్స్ తయారు చేయడం అదేవిధంగా వాటి నాణ్యత ఎనర్జీ ఎఫిషియన్సీలను అధ్యయనం' చేసినందుకుగాను డాక్టరేట్ లభించింది. ఏయూ విసి ఆచార్య పీవీజీడీ ప్రసాద్ రెడ్డి నుంచి డాక్టరేట్ ఉత్తర్వులను సునీల్ స్వీకరించారు. ఈ సందర్భంగా సునీల్‌ను విభాగ ఆచార్యులు పరిశోధకులు విద్యార్థులు అభినందించారు.

మల్కాపురం సీఐపై ఈసీ సస్పెన్షన్ వేటు

విశాలాంధ్ర - విశాఖ క్రైమ్: స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ వేసిన కోయలాడ వేంకటేశ్వర జగదీష్ పట్ల మల్కాపురం సీఐ సన్యాసినాయుడు అనుచిత ప్రవర్తనతో చిత్రహింసలకు గురిచేశారని ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు ఆరోపణల నేపథ్యంలో సీఐపై ఎన్నికల కమిషన్ సస్పెన్షన్ వేటు వేసింది. విశాఖ పశ్చిమ నియోజకవర్గ స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ వేసిన కోయలాడ వేంకటేశ్వర జగదీష్ అనే రౌడీ షీటర్ పట్ల సీఐ అనుచితంగా ప్రవర్తించినట్టు అభియోగం వచ్చింది. నామినేషన్‌ను వెనక్కి తీసుకోవాలని చిత్ర హింసలు పెట్టినట్టు ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు అందడంతో విచారణ అనంతరం సీఐను సస్పెండ్ చేయాలని స్థానిక అధికారులను ఎన్నికల కమిషన్ పరిశీలకులు ఆదేశించారు. ఎంవీపీ, పద్మనాభం సీఐగా ఉన్న సమయంలో సదరు సీఐపై అనేక ఆరోపణలున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఆర్మీ ఉద్యోగిపై హత్యాయత్నం కేసు కాస్త కొట్లాట కేసుగా మార్చడంపై పోలీసుల తీరుపై విమర్శలు వెల్లువెత్తుతాయి. అలాగే దళిత యువకుడికి థర్డ్ డిగ్రీ పేరుతో కాళ్ళు విరిచేసిన ఘటన విశాఖలో సంచలనం రేపింది. చివరకు విశాఖ వెస్ట్ నియోజకవర్గ స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ వేసిన కోయలాడ వేంకటేశ్వర జగదీష్ అనే రౌడీ షీటర్ పట్ల సీఐ అనుచితంగా ప్రవర్తించినట్టు అభియోగం రావడంతో సీఐపై వేటు వేయక తప్పలేదు. ప్రస్తుతం జరిగిన ఘటనపై విచారణకి ఆదేశించినట్లు తెలుస్తోంది.

వైసీపీలోకి భారీ చేరికలు

విశాలాంధ్ర - భీమిలి: నియోజకవర్గ పరిధిలో ఉన్న జయంతి వాని అగ్రహారంలో టిడిపి, జనసేన నుంచి పలువురు వైసీపీలో చేరారు. వైసీపీ అభ్యర్థి అవంతి శ్రీనివాసరావు సమక్షంలో పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా టీడీపీ జనసేనకు చెందిన నాయకులు మాట్లాడుతూ గంటా పాలనలో టిడిపి నాయకులు, కార్యకర్తలు మాత్రమే బాగుపడతారని ప్రజల బ్రతుకులు చితికిపోయే పరిస్థితి నెలకొంటుందని అన్నారు. అటువంటి నాయకుడితో నడవడం ఇష్టం లేక ప్రజల మధ్యకు వెళ్లి వారి బాగోగులు చూసి సమస్యలు పరిష్కారం చేయడమే కాక అందర్నీ ఆప్యాయంగా పలకరించే అవంతి శ్రీనివాసరావు వెంట నడిచేందుకు పార్టీలో చేరామన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

జగన్‌పై వ్యాఖ్యలు చేయడం మంచి పద్ధతి కాదు

విశాలాంధ్ర - ఆనందపురం: రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పై వ్యాఖ్యలు చేయడం మంచి పద్ధతి కాదని ఆనందపురం మండల పార్టీ ప్రెసిడెంట్ బంక సత్యం అన్నారు. ఎప్పుడూ కనిపించని నాయకులు ఎన్నికల సమయంలో హడావిడిగా వచ్చి ఓటర్లను మోసం చేసేందుకు మరల ఓట్ల కోసం మసి పూసి మారేడు కాయ చేస్తున్నారని అన్నారు. ఎన్నాళ్లకో కనిపించిన గంట శ్రీనివాసరావు ఈరోజు అవంతి శ్రీనివాసరావుపై, అలాగే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిపై వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. సోమవారం మండల వైసీపీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ప్రజల సమస్యలు కనిపించని గంటా ఇప్పుడు అధికార పార్టీ ప్రభుత్వాన్ని తీవ్ర స్థాయిలో విమర్శించడానికి వస్తున్నారని అన్నారు. కరోనా లాంటి సమయంలో ఎక్కడా కనిపించని నాయకులు ఈరోజు ఏ మొఖం పెట్టుకొని ఓట్లు అడుగుతున్నారని ప్రశ్నించారు. నిజంగా సేవ చేసే దృక్పథంతో రాజకీయాల్లోకి వచ్చినట్లయితే మీరు చేసిన అభివృద్ధి జనాలకు చూపించండి అని బడుగు బలహీన వర్గాలకు అభివృద్ధికి వైఎస్ఆర్సిపి ప్రభుత్వం ఎప్పుడు ముందుంటుందని అన్నారు. కార్యక్రమంలో వైసీపీ వర్కింగ్ ప్రెసిడెంట్ మజ్జి

వెంకట్రావు, వైస్ ఎంపీపీ రామకృష్ణ, సర్పంచులు బిఆర్బీ నాయుడు, లోడల రమణ, నాయకులు, షినగం దామోదర్‌రావు, షినగం చిన్న రామారావు, చందక అప్పలస్వామి, కోన శ్రీను, అప్పలస్వామినాయుడు పాల్గొన్నారు.

ఉత్తర భారతీయుల సమస్యలు పరిష్కరిస్తా

పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదారి ఆనంద్ కుమార్

విశాలాంధ్ర - మద్దిపాలెం: ఉత్తర భారతీయుల సమస్యలు పరిష్కరిస్తానని, ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీలో ఉన్న తనకు మద్దతు తెలపాలని విశాఖ పశ్చిమ నియోజకవర్గం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదారి ఆనంద్ కుమార్ అన్నారు. జీవీఎంసీ 60వ వార్డ్ కార్పొరేటర్ పివి సురేష్ ఆధ్వర్యంలో శ్రీహరిపురం గణేష్ పూజ కల్చర్ అసోసియేషన్ కమిటీ సభ్యులు, నార్త్ ఇండియన్స్ నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో ఆనంద్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆనంద్ మాట్లాడుతూ నార్త్ ఇండియన్స్ సర్టిఫికెట్స్ రావట్లేదన్న విషయం తన దృష్టికి వచ్చిందని, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి త్వరలో ఈ సమస్య పరిష్కరిస్తానని ఆయన నార్త్ ఇండియన్స్‌కి హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వస్తే స్థానికులతో పాటు నార్త్ ఇండియన్స్‌కి కూడా సమస్యలు పరిష్కరిస్తారు అన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో విశాఖ పశ్చిమ నియోజకవర్గం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదారి ఆనంద్ కుమార్‌కి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించినట్లయితే, ఎమ్మెల్యే అయిన తర్వాత మీ సమస్యలను తక్షణమే పరిష్కరిస్తానని అన్నారు.

ఆనంద్ ఎమ్మెల్యే అయితే సమస్యలు పరిష్కారం

ఆదారి సతీమణి మాలతి

పశ్చిమ నియోజకవర్గం పరిధి 89వ వార్డు భారవేలు నగర్, కొత్తపాలెం సూర్యా నగర్, చంద్రంపాలెంకు చెందిన పలువురు టీడీపీ కార్యకర్తలు వైసీపీ పార్టీలో చేరారు. ఎన్‌ఏడీ వైసీపీ పార్టీ కార్యాలయంలో వీరందరికీ పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదారి ఆనంద్ కుమార్ సతీమణి ఆదారి మాలతి వైసీపీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. మాలతి మాట్లాడుతూ వైసీపీ పార్టీ ప్రతి కార్యకర్తని గుర్తిస్తుందని అన్నారు. పార్టీ విజయానికి అందరూ కృషి చెయ్యాలని విజ్ఞప్తి చేశారు.

జగనన్నతోనే పథకాలు, అభివృద్ధి సాధ్యం

- వాసుపల్లికి అల్లారక్ష కట్టిన ముస్లింలు

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్: నీలిమంబ అమ్మవారి ఆశీస్సులతో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మరోసారి విశాఖలో ప్రమాణ స్వీకారం చేస్తారని విశాఖ పార్లమెంట్ అభ్యర్థి బొత్స ఝాన్సీ, ఎమ్మెల్యే అభ్యర్థి వాసుపల్లి గణేష్ కుమార్ అన్నారు. 36వ వార్డులో కార్పొరేటర్ మేరీ జోన్స్, మాసిపోగురాజు ఆధ్వర్యంలో వాసుపల్లి ఎన్నికల ప్రచారం పూర్ణ మార్కెట్ నుండి ప్రారంభమైంది. నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, వైసీపీ నగర అధ్యక్షుడు కోలా గురువులుతో పాటు తదితర ముఖ్య నాయకులు వారితో పాటు కదిలారు. పూర్ణ మార్కెట్ జంక్షన్ నుండి ఏవీఎన్ కాలేజీ వద్ద భారీ గజమాలతో స్వాగతం పలికారు. ఏవీఎన్ కాలేజీ రోడ్డు చిన్నవల్లి వీధి, రెల్లి వీధి వరకు భారీగా కదలి వచ్చిన జనసందోహంతో ప్రచార ర్యాలీ సాగింది. ఉత్సాహంగా ఈలలు వేస్తూ సాగిన యువత, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, అంబేద్కర్ వేషధారులతో ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా బొత్స ఝాన్సీ మాట్లాడుతూ జగనన్న రావాలి మా కుటుంబాలు మళ్లీ సంతోషంగా సాగాలి అంటూ ప్రజల నీరాజనాలు పలుకుతున్నారు. వాసుపల్లి గణేష్ కుమార్ మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి పవిత్ర గ్రంథంగా భావించే ప్రజల కష్టాలు తీర్చే సంక్షేమ పథకాల మేనిఫెస్టోతో వైసీపీ శ్రేణుల్లో మరింత ఉత్సాహాన్ని నింపిందని అన్నారు. దక్షిణంలో కాకుండా ఏడు నియోజకవర్గాల్లో బొత్స ఝాన్సీ గెలుపుతో పాటు విశాఖ వైసీపీ కైవసం కాబోతుందని జోష్యం చెప్పారు. అంజుమాన్ మసీదులో వాసుపల్లి నమాజ్ అనంతరం ముస్లిం పెద్దలు ఆయనకి అల్లా రక్ష కట్టి ఆశీర్వచనాలు అందించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు గంపల గిరిధర్, రామానంద, డాక్టర్ జహీర్ అహ్మద్, రెల్లి కార్పొరేషన్ రాష్ట్ర ఛైర్మన్ వద్దాది మధుసూదన్ రావు, రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి ఖాజా వల్లి, వార్డు నాయకులు కంతిమచ్చు సాగర్ తదితరులు పాల్గొన్నారు.

దళిత ఆత్మీయ సదస్సును జయప్రదం చేయండి

విశాలాంధ్ర - గాజువాక: వచ్చే నెల 2వ తేదీన నిర్వహించనున్న దళిత ఆత్మీయ సదస్సు విజయవంతం చేయాలని కూర్మన్నపాలెం ఉడానగర్ ఫేజ్-1 నందు ఉన్న శ్రీరత్న ఫంక్షన్ హాల్లో 85,86, 87, 88, 79 వార్డులకు చెందిన వైసీపీ ఎస్సీ సెల్ కార్యకర్తల సమావేశం జరిగింది. మాటూరి శ్రీనివాసరావు అధ్యక్షత వహించిన ఈ సభలో పలువురు దళిత నాయకులు పాల్గొన్నారు. వైసీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి యం.వరదుడు మాట్లాడుతూ జగన్ దళితుల పక్షపాతిగా అభివర్ణించారు. ముఖ్యంగా జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీల కోసం చేపట్టిన అనేక సంక్షేమ పథకాలు, విద్యా, వైద్యం, వ్యవసాయం కోసం చేస్తున్న కృషిని కొనియాడారు. మే 13న నిర్వహించు సార్వత్రిక ఎన్నికలలో గాజువాకలో ఉన్న ఎస్సీ సామాజిక వర్గం ఎమ్మెల్యే అభ్యర్థి గుడివాడ అమర్నాథ్‌ని, ఎంపీ అభ్యర్థి ఝాన్సీ లక్ష్మీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని తీర్మానించారు. అలాగే, మే 2న సాయంత్రం 6 గంటలకు గంట్యాడ పాపింగ్ కాంప్లెక్స్ దగ్గర నిర్వహించు దళిత ఆత్మీయ సదస్సుకి గాజువాకలో ఉన్న ఎస్సీ, ఎస్టీ సభ్యులందరూ హాజరై తమ సంఘీభావం తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గంట్యాడ గురుమూర్తి, బలిరెడ్డి పెంటయ్య, గాలి ఆనంద్,

వై.మస్తానయ్య, బత్తిన సత్తిబాబు, కొల్లి దేముడు, డాక్టర్ జి.విజయ్ కుమార్, జి.నిర్మల, ఎస్.పద్మ, జి.రోజా రాణి, ఇందిరా రత్నం, దాసరి పుల్లారావు, మండే సత్యనారాయణ, బాబాసాహెబ్ బంగారి అప్పలరాజు, పాము రామకృష్ణ,కటికల ప్రభాకర్, హేమ్ మా ఆనంద్, మీరాబాబు, పాల్శెట్టి పైడిరాజు, నాగరాజు, కాకినాడ పెంటారావు, దరిగి రవి, పిఎస్ఎన్ మూర్తి, ఎం.కైలాష్, దాస్, బచ్చల పైడిరాజు, బలిరెడ్డి శ్రీకాంత్, కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

బ్యాంక్ ఖాతాల్లోకే పెన్షన్....వృద్ధులకు ఇళ్ల వద్దే పంపిణీ

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్: ఎన్నికల ప్రవర్తనా నియమావళికి లోబడి ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం విశాఖపట్నం జిల్లాలో లబ్ధిదారులందరికీ సకాలంలో సామాజిక భద్రతా పెన్షన్లు పంపిణీ చేయుటకు అన్ని ఏర్పాట్లు చేయడమైనది. పెన్షన్ పొందుట కొరకు లబ్ధిదారులు ఎవ్వరూ సచివాలయాలకు రానవసరం లేదని జిల్లా కలెక్టర్ ఎ.మల్లికార్జున తెలిపారు. పెన్షన్ పంపిణీ కార్యక్రమము మే 1వ తేదీ నుండి ప్రారంభమై 5 వ తేదీ వరకు జరుగుతుందన్నారు. వికలాంగులు, తీవ్ర అనారోగ్యంతో ఉన్నవారు, మంచానికి పరిమితమైన వారు, చక్రాల కుర్చీకి పరిమితమైన వారు, వృద్ధ వితంతువులకు వారి ఇంటివద్దనే నగదు రూపంలో పెన్షన్ పంపిణీచేస్తారన్నారు. మిగిలిన వారందరికీ డిబిటి పద్ధతిలో వారి వారి బ్యాంకు ఖాతాలలో పెన్షన్ మొత్తం జమ చేయబడుతుందన్నారు. పెన్షన్ కోసం ఎవరూ గ్రామ, వార్డు సచివాలయాలకు వెళ్లనవసరం లేదన్నారు. పెన్షన్ మొత్తం జమ చేయబడిన విషయం వారి ఆధార్‌కు అనుసంధానమైన మొబైలు నెంబరుకు మెసేజ్ రూపంలో వస్తుందన్నారు. జిల్లాలో ఉన్న మొత్తం పెన్షన్‌దారులు 1,64,899 మందికి గాను రూ.49,77,74,500/-లు పంపిణీ చేయవలసి ఉండగా, వారిలో డిబిటి పద్ధతి ద్వారా 1,22,278 మంది పెన్షన్‌దారులకు రూ. 36,68,40,000/- లు వారి వారి బ్యాంకు ఖాతాలకు నేరుగా మే 1వ తేదీన జమ చేయడం జరుగుతుందన్నారు. మిగిలిన 42,621 మంది పెన్షన్‌దారులకు రూ.13,09, 34,500/- లు వారి వారి ఇంటివద్దనే ప్రభుత్వ యంత్రాంగం ద్వారా పెన్షన్ పంపిణీ జరుగుతుందన్నారు. అదే విధంగా ఏ లబ్ధిదారునికైనా మే 2వ తేదీ సాయంత్రం లోపు పెన్షన్ మొత్తం వారి ఖాతాలకు జమ కానట్లయితే వారికి మే 3వ తేదీన వారి పెన్షన్‌ను నగదు రూపంలో వారి ఇంటివద్దనే పంపిణీ చేయుటకు ఏర్పాట్లు చేయడమైనదని తెలిపారు. పెన్షన్ లబ్ధిదారులు ఎవ్వరూ పెన్షన్ పొందుటానికి ఎక్కడికీ వెళ్లనవసరం లేదన్నారు. వేసవి, అధిక ఉష్ణోగ్రతల దృష్ట్యా పెన్షన్ లబ్ధిదారులు బ్యాంకు ఖాతాలు గానీ, వారి ఇంటివద్దకు వచ్చి గాని అన్ని పెన్షన్లు అందజేయడం జరుగుతుందని తెలిపారు.

పోలీసు సిబ్బందికి వేసవి కిట్లు పంపిణీ

విశాలాంధ్ర - విశాఖ క్రైమ్: పోలీసు సిబ్బందికి విధులు కేటాయించి బందోబస్తు డ్యూటీ చేయించుకోవడమే తమ పని అన్నట్లు ఉన్నతాధికారులు భావించే కాలంలో అందుకు భిన్నంగా సి.పి.రవి శంకర్ ఆలోచించారు. సిబ్బంది సంక్షేమంపై దృష్టి సారించారు. దీనిలో భాగంగా ఆయా విధుల్లో ఉన్న వారికి కనీస సదుపాయాలు కల్పించి వసతులతో పాటుగా ఎండవేడిమి నుంచి ఉపశమనం పొందేందుకు చర్యలు తీసుకున్నారు. మండుటెండల్లో విధులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ సిబ్బంది కి ఎండల నుంచి ఉపశమనం పొందేందుకు గాను ప్రత్యేకముగా సీపీ వెల్ఫేర్ ఫండ్ నుండి రూపాయలు సుమారు 2,65,000 /- నిధులు వెచ్చించి 400ల థర్మల్ వాటర్ బాటిళ్లు, నాప్కిన్లు, చలువ కళ్లద్దాలు, తెలుపు టోపీలు, మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. అత్యవసర సమయాల్లో ప్రజల ప్రాణాలు కాపాడడంలో పోలీసులను మరింత భాగస్వామ్యం చేస్తూ ప్రథమ చికిత్సకు అవసరమయ్యే ఎమర్జెన్సీ ట్రామా కిట్లను యంగ్ ఇండియన్స్ ఎన్‌జిఓ వారి సహకారంతో హార్మొనీ ఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ సి.ఎస్.ఆర్ యాక్టివిటీలో భాగంగా సుమారు 2,00,000 రూపాయలు విలువ చేసే 66 ఎమర్జెన్సీ ట్రామా కిట్లను, 06 ఫోల్డబుల్ స్ట్రెచర్లు, ఎ.ఎం.బి.యు బ్యాగ్ (ఎయిర్ మిక్సర్ బ్లోయింగ్ మిషన్)లను అందజేశారు. సీపీ ఆధ్వర్యంలో

నిర్వహించిన ఈ కార్యక్రమంలో జాయింట్ సీపీ ఫక్కీరప్ప, ట్రాఫిక్ ఏ.డి.సి.పి, ట్రాఫిక్ ఎ.సి.పి-01 , విరాట్ మహేశ్వరి, డైరెక్టర్, హార్మొనీ ఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్, రాజ్ కొడాలి, చైర్- యంగ్ ఇండియన్స్ ఎన్‌జిఓ, హర్ష నందన్, హర్ష నందన్ ,యంగ్ ఇండియన్స్ ఎన్‌జిఓ, రాజా ఉప్పలపాటి , డాక్టర్ ప్రత్యూష తదితరులు పాల్గొన్నారు.

ప్రజల ఆస్తులు జగన్ చేతిలోకే...జీవో 512 రద్దు చేయాలి

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: ప్రజల ఆస్తులను జగన్ చేతుల్లోకి పెట్టుకోవడానికే, ప్రజలకు తీవ్రంగా నష్టం కలిగించే జీవో నెంబర్ 512 తీసుకువచ్చారని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, బిజెపి కూటమి ఉత్తర నియోజకవర్గం అభ్యర్థి పి.విష్ణుకుమార్ రాజు అన్నారు. సోమవారం సాయంత్రం సీతమ్మధార బిజెపి ఎన్నికల కార్యాలయంలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఇప్పటికే అనేక ఆస్తులను 22 ఏ నిషేధిత జాబితాలో పెట్టి బెదిరించి వైసిపి ప్రభుత్వం తమ వశం చేస్తుందన్నారు. ఇప్పుడు తాజాగా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో కొత్త జీవోను ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న సమయంలో అమలు చేయడం దారుణమన్నారు. ఈ జీవో వ్యతిరేకిస్తూ ప్రజలు, న్యాయవాదులు పెద్ద ఎత్తున ఆందోళన చేసినా వైసీపీ ప్రభుత్వం పట్టించుకోకపోవడం అన్యాయం అన్నారు. సామాన్య ప్రజలను ఇబ్బంది పెట్టి, ప్రజల ఆస్తులను దోచుకోవడానికి జీవో 512 తీసుకువచ్చారని మండిపడ్డారు. ఉత్తర నియోజకవర్గం వైసీపీ అభ్యర్థి కెకె రాజు అరాచకాలకు క్యారాఫ్ అడ్రస్ గా మారారని ఆరోపించారు. 14 ఏళ్ళు ముఖ్యమంత్రిగా పని చేసిన చంద్రబాబునే విశాఖ ఎయిర్ పోర్టు లో అడ్డుకున్న కేకే రాజు, విశాఖలో అనేక అక్రమాలకు దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ప్రజలు వీటిని గ్రహించి కూటమి అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు ఈ మీడియా సమావేశంలో జనసేన నేతలు పసుపులేటి ఉషా కిరణ్, బొడ్డేపల్లి రఘు , టిడిపి నేత ఎండి నజీర్‌లు పాల్గొన్నారు.

ప్రత్యేక హాకర్స్ జోన్ ఏర్పాటుకు కృషి

ఉత్తర నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కె.కె.రాజు

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: ఫ్రూట్స్, పువ్వులు, వెజిటేబుల్స్ అసోసియేషన్ సభ్యుల ఇతర వ్యాపారాలు చేసుకునే వారికోసం ప్రత్యేక హాకర్స్ జోన్ ఏర్పాటు చేస్తానని విశాఖ ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కె.కె.రాజు హామీ ఇచ్చారు. ఈ మేరకు విశాఖ ఉత్తర నియోజకవర్గం తాటిచెట్లపాలెం 80 అడుగుల రోడ్డు సమీపంలో గల వాటర్ ట్యాంకు వద్ద తాటిచెట్లపాలెం పరిసర ప్రాంతాల యొక్క ఫ్రూట్స్ మర్చంట్స్ సంఘాలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కె.కె.రాజు మాట్లాడుతూ ఇప్పటికే విశాఖ ఉత్తర నియోజకవర్గం పరిధిలో గల సీతమ్మధార రైతు బజార్ వద్ద ఈనాడు గోడౌన్ ఆనుకొని ఇటు సత్యం జంక్షన్ వరకు అటు అల్లూరి సీతారామరాజు విగ్రహం వరకు హాకర్స్ కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేసి లబ్ధి చేకూర్చడం జరిగిందని అన్నారు. అదేవిధంగా ఈ ప్రాంతంలో కూడా ఇప్పటికే కొన్ని స్థలాలను మేము గుర్తించడం జరిగిందని అన్నారు. కబ్జాలకు గురైన కొన్ని స్థలాలను ప్రభుత్వానికి అప్పగించే విధంగా చేసి తద్వారా ఆ స్థలాల్లో హాకర్స్ కోసం ప్రత్యేక జోను ఏర్పాటు చేసి మీ వ్యాపారాలు రెండింతలు అయ్యేవిధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అంతేకాకుండా 1500 కోట్లు పెట్టుబడితో మన కైలాసపురం వద్ద నిర్మాణంలో ఇనార్బిట్ మాల్

పూర్తయితే రోజుకి తక్కువలో 20 వేలు నుంచి 50 వేల వరకు మాల్స్‌కు వచ్చే అవకాశం ఉందని తద్వారా మీ వ్యాపారాలు మరింత లాభదాయకంగా ఉంటాయని అన్నారు. వచ్చే ఎన్నికల్లో మీరందరూ ఆలోచించి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కె కె రాజు కోరారు. ఈ కార్యక్రమంలో ఉత్తర నియోజకవర్గం ఎన్నికల పరిశీలకులు చొక్కాకుల వెంకటరావు, 45, 55 వార్డ్ కార్పొరేటర్స్, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కంపా హనుక్, కెవియన్ శశికళ, వార్డు అధ్యక్షుడు పైడి రమణ, జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు అల్లు శివ గణేష్, అసోసియేషన్ ప్రతినిధులు శంకర్, లక్ష్మణ్, వెంకటేష్, తిరుపతిరావు, రాఘూర్ తదితరులు పాల్గొన్నారు.

గంటా గెలుపుతో.. భీమిలికి మహర్దశ

విశాలాంధ్ర - భీమిలి: భీమిలి అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం గంటా శ్రీనివాసరావుని అత్యధిక మెజారిటీతో గెలిపించవలసిన అవశ్యకత ఎంతైనా ఉందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు అన్నారు. భీమిలి జోన్ 3వ వార్డులో ఉన్న అప్పికొండపేట, కొంకిపేట, కొండపేట, రామారావు పేట తదితర ఏరియాలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. గంటా నూకరాజు స్థానికుల సహకారంతో సూపర్ సిక్స్, మేనిఫెస్టోలో ఉన్న పథకాలపై కరపత్రాలు పంపిణీ చేస్తూ వివరించారు. గంటా గెలుపు తథ్యమైంది అత్యధిక మెజారిటీ కోసం మన ప్రయత్నం సాగాలని అన్నారు. భీమిలి అభివృద్ధి గంటాతోనే సాధ్యమని అన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే నిరుద్యోగ యువతకు భృతి, మహిళలకు ఉచిత బస్ సౌకర్యం, సంవత్సరానికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు, ఎంతమంది అమ్మాయిలు చదువుకుంటే అంతమందికి ఏడాదికి 15,000 రూపాయల ఆర్థిక సాయం, మహిళలకు ఆర్థిక భరోసా వంటి ఎన్నో పథకాలు ప్రజలకు అందుబాటులోకి శాతం లబ్ధి చేకూరుస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గాదు అప్పలనాయుడు, 3,2 వ వార్డు కార్పొరేటర్లు గంటా అప్పలకొండ, గాదు చిన్ని కుమారి లక్ష్మీ, బిజెపి నాయకులు కంటుబుక్క రామానాయుడు, కంటుబుక్క సునీత, జనసేన నాయకులు అక్కరమాని దివాకర్, తెలుగుదేశం పార్టీ నాయకులు గొలగాని నరేంద్రకుమార్, గాదు సన్యాసినాయుడు పాల్గొన్నారు.

జగనన్నతోనే పేదల జీవితాల్లో సంక్షేమ వెలుగులు

విశాలాంధ్ర - విశాఖసిటీ: అర్హులకు సంక్షేమ పథకాలు అందాలన్నా సంక్షేమ సారథి జగనన్న ప్రభుత్వంతోనే సాధ్యమని వైసీపీ తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి ఎంవీవీ సత్యనారాయణ అన్నారు. ఈ మేరకు 98వరోజు సోమవారం స్థానిక జీవీఎంసీ 13వ వార్డ్ కార్పొరేటర్ కెల్లా సునీత సత్యనారాయణ ఆధ్వర్యంలో ఆరిలోవ లాస్ట్ బస్టాప్ నుండి పాండురంగపురం,వెర్రి దుర్గానగర్, దుర్గాబజార్, ఎస్.ఎం.ఎల్ నగర్, శివశంకర్ నగర్, సాయి నగర్, శ్రీకాంత్ నగర్ వి ఎస్ఎన్ యు ఆర్ఎం, దీనదయాల్ పురం, ప్రాంతాలలో విస్తృత ఎన్నికల ప్రచారం నిర్వహించి గడపగడపకు వెళ్లి జగనన్న సంక్షేమ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి గారితోనే పేదల జీవితాల్లో సంక్షేమ వెలుగులు వచ్చాయని అన్నారు. గడిచిన 5 సంవత్సరాలలో కోట్లు రూపాయల విలువైన అభివృద్ధి పనులు చేపట్టి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించానని కావున ఈ ఎన్నికల్లో మీరందరూ సహకరించి నన్ను ఎమ్మెల్యే గెలిపిస్తే మన నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని

హామీ ఇచ్చారు. ఈ ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి అత్యధిక మెజారిటీ ఇవ్వాలని కోరారు. రానున్న సార్వత్రిక ఎన్నికలు పేదవాడికి పెత్తందారులకు మధ్య జరుగుతున్న ఎన్నికలని అన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఏపీ ముఖ్యమంత్రిగా జగనన్నను మరల ఆశీర్వదించాలని, విజ్ఞప్తి చేశారు.

దక్షిణంలో ప్రముఖ నటుడు పృథ్వీ ప్రచారం

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్: దక్షిణ జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి వంశీకృష్ణ శ్రీనివాస్ విశాఖ దక్షిణంలో సినీ నటుడు పృథ్వీతో ఎన్నికల ప్రచారం

నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం వ్యవస్థలన్నింటిని నిర్వీర్యం చేసిందని సినీనటుడు పృథ్వీ విమర్శించారు. సోమవారం దక్షిణ నియోజకవర్గం జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి వంశీకృష్ణ శ్రీనివాస్‌కు మద్దతుగా 37వ వార్డులో పర్యటిస్తూ ప్రజలను పలకరిస్తూ ప్రచారం చేశారు. జనసేనకు గ్లాసు గుర్తుకు ఓటు వేసి ప్రజల మంచి భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని సూచించారు. నిత్యావసరాల ధరలు పెరుగుదల, ఆర్టీసీ ఛార్జీలు, తడిసి మోపుడైన విద్యుత్ బిల్లులు, సామాన్య ప్రజల నడ్డి విరిచిన ఈ ప్రభుత్వానికి చరమగీతం పాడాలని పృథ్వీ పేర్కొన్నారు.

ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ ఆర్థిక ఫలితాలు వెల్లడి

విశాలాంధ్ర - విశాఖ సిటీ: సంక్షిప్తంగా ఆర్థిక ఫలితాలు ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ డైరెక్టర్ల బోర్డు, ఈరోజు జరిగిన తమ సమావేశంలో, మార్చి 31, 2024తో ముగిసిన త్రైమాసికం సంవత్సరానికి ఆడిట్ చేయబడిన ఆర్థిక ఫలితాలను ఆమోదించింది. వార్షిక లాభదాయకత నికర లాభం ఇయర్ ఆన్ ఇయర్ 21 శాతం పెరిగి ఆర్థిక సంవత్సరం (ఎఫ్ వై) 2023లో రూ. 2,437 కోట్ల నుండి ఆర్థిక సంవత్సరం (ఎఫ్ వై) 2024లో రూ. 2,957 కోట్లకు చేరింది. ఈ రెండు సంవత్సరాల ట్రేడింగ్ లాభాలను మినహాయించి నప్పుడు పీఏటీ వృద్ధి ఇయర్ ఆన్ ఇయర్ 28 శాతం వద్ద ఉంది. కోర్ ప్రీ-ప్రొవిజనింగ్ ఆపరేటింగ్ ప్రాఫిట్ (ట్రేడింగ్ లాభాలను మినహాయించి పీ పీఓపీ) ఇయర్ ఆన్ ఇయర్ 31 శాతం పెరిగి ఆర్థిక సంవత్సరం (ఎఫ్ వై) 2023లో రూ. 4,607 కోట్ల నుండి ఆర్థిక సంవత్సరం (ఎఫ్ వై) 2024కి రూ. 6,030 కోట్లకు చేరుకుంది. నికర వడ్డీ ఆదాయం (ఎన్ ఐ ఐ) ఇయర్ ఆన్ ఇయర్ 30 శాతం పెరిగి ఆర్థిక సంవత్సరం 2023లో రూ. 12,635 కోట్ల నుండి ఆర్థిక సంవత్సరం 2024లో రూ. 16,451 కోట్లుకు చేరుకుంది.

న్యాయవాదుల సంఘం అధ్యక్షునిగా పార్వతీశం



విశాలాంధ్ర - భీమిలి: భీమునిపట్నం న్యాయవాదుల సంఘం అధ్యక్షునిగా ఎంవి పార్వతీశం ఎన్నికయ్యారు. పార్వతీశం అత్యధిక మెజారిటీతో ఎస్.జనార్ధన్ రావుపై గెలుపొందారు. ప్రధాన కార్యదర్శిగా కేఎస్.ఎం.సుధాకర్, అత్యధిక మెజారిటీతో ఎస్.సూరిబాబు అత్యధిక మెజారిటీతో గెలుపొందారు. కోశాధికారిగా మమ్మిడి శెట్టి సునీల్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా బమ్మిడి సూర్యనారాయణ, సంయుక్త కార్యదర్శిగా బోర సూర్య ప్రకాష్ రెడ్డి, కార్యనిర్వాహక సభ్యులుగా బి.అప్పలరాజు, వి.అరుణ కుమారి, వై.నర్సింగరావు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతనముగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులను పలువురు సీనియర్ న్యాయవాదులు అభినందించి సత్కరించారు.

ఆదారిని గెలిపించండి

విశాలాంధ్ర-గోపాలపట్నం: గ్రేటర్ విశాఖ గోపాలపట్నం 92 వ వార్డు నరసింహ నగర్, పద్మనాభ నగర్, లెవర్స్ కాలనీలలో వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు బెహరా భాస్కరరావు ఆధ్వర్యంలో పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి ఆదారి ఆనంద్ కుమార్ సతీమణి ఆదారి మాలతి ఎన్నికల ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ

ప్రజలతో కొంతసేపు ముచ్చటించి రానున్న ఎన్నికల్లో మద్దతు తెలిపి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి ఆదారి ఆనంద్ కుమార్, విశాఖ ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీ లక్ష్మి లను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ గునిశెట్టి శ్రీనివాసరావు, 92వ వార్డు అధ్యక్షులు గొర్లె అప్పల సోమి నాయుడు పాల్గొన్నారు.

అమేజాన్ పేతో పలు రాయితీలు

విశాలాంధ్ర -విశాఖ సిటీ: అమేజాన్ పే తో, ట్రిప్ ను నిర్వహించడం ఎన్నడూ లేనంత సులభం. బుక్కింగ్స్ ఒత్తిడి విసుగు కలిగించే ప్రయాణాలకు వీడ్కోలు చెప్పండి. సౌకర్యం ఉత్తేజభరితమైన బహుమతుల ప్రపంచంలోకి అడుగు పెట్టడానికి సిద్ధంగా ఉండండి. విమానాలు, క్యాబ్, హోటల్ బుక్కింగ్స్ నుండి వినోదాత్మకమైన ప్రయాణ గాడ్జెట్స్ వరకు మేము ఉత్తమంగా వేసవి నుండి తప్పించుకునే ప్రణాళిక చేసాము. కబుర్లకి, సిద్ధంగా ఉండండి, సన్ స్క్రీన్ తీసుకోండి. అమేజాన్ పే తో మీ వేసవి విడిదికి ఉపయుక్తం. అమేజాన్ పే తో ప్రయాణ టిక్కెట్లు బుక్ చేయడం సులువు. అంతర్జాతీయ విమానాల పై రూ. 5000 వరకు తగ్గింపు డొమెస్టిక్ విమానాలపై 10 శాతం వరకు తగ్గింపు పొందండి, అసౌకర్యం ఇబ్బంది రహితంగా, వేగవంతంగా చేయండి. ఇంకా ఏంటి, అమేజాన్ పే ఐసీఐసీఐ బ్యాంక్ క్రెడిట్ కార్డ్ తో అదనంగా 5 శాతం క్యాష్ బ్యాక్, హోటల్ బసలు బుక్ చేయడానికి అమేజాన్ పే తో బుక్కింగ్స్ పై 30 శాతం ర్యాఛ్ అందిస్తున్నాం. బుక్కింగ్ క్యాబ్స్ సౌలభ్యంతో ఓలా, ఉబర్ లపై వన్-క్లిక్ చెల్లింపులతో ట్రిప్స్ ను మరింత వినోదాత్మకంగా చేయడానికి అమేజాన్ పే బ్యాలెన్స్ ను ఉపయోగించండి అని సంస్థ ప్రతినిధి తెలిపారు.

టీకేయం నుంచి టొయోటా రూమియన్

విశాలాంధ్ర - విశాఖ సిటీ: టొయోటా కిర్లోస్కర్ మోటర్ (టీకేఎం), ఈరోజు అధికారికంగా టొయోటా రూమియన్ యొక్క కొత్త గ్రేడ్ జీ - ఏ టీ ధరతో పాటు ఈ- సీ ఎన్ జీ బుకింగ్‌లను తిరిగి తెరిచినట్లు అధికారకంగా ప్రకటించింది. కొత్తగా విడుదల చేసిన జీ - ఏటీ వేరియంట్ దాని సాటిలేని స్థలం, సౌకర్యం, అద్భుతమైన ఇంధన సామర్థ్యం, ఆకర్షణీయమైన ప్రీమియం బాహ్య డిజైన్‌తో రూమియన్ యొక్క కొత్త ఆమోదాన్ని మరింత పెంచుతుందని భావిస్తున్నారు. కొత్త వేరియంట్ రూ. 13,00,000. డెలివరీలు మే 5 నుండి ప్రారంభమవుతాయని భావిస్తున్నారు. వినియోగదారులు రూ. 11,000/- బుకింగ్ మొత్తంతో ఏదైనా టొయోటా అధీకృత డీలర్‌షిప్‌లో లేదా ఆన్‌లైన్‌లో వాహనాన్ని బుక్ చేసుకోవచ్చు. టీకేయం వైస్ ప్రెసిడెంట్ - సేల్స్ అండ్ స్ట్రాటజిక్ మార్కెటింగ్, శబరి మనోహర్ మాట్లాడుతూ టొయోటా రూమి యన్ లైనప్‌కి కొత్త గ్రేడ్‌ను జోడించడానికి మేము సంతోషిస్తున్నాము. జిటి వేరియంట్ బుకింగ్‌లు ఇప్పుడు తెరవబడ్డాయన్నారు. ఆగస్ట్ '23లో విడుదల చేసినప్పటి నుండి, టొయోటా రూమియన్ కస్టమర్‌ల నుండి ఉత్సాహాన్ని సృష్టించిందన్నారు. ఆరోగ్యకరమైన బుకింగ్‌లకు దోహదపడింది అని అన్నారు.